9:6). పౌలు బహువిద్యావంతుడు అయినను అతడు సువార్తను బోధించాడు (గలతీ 1:11,12). క్రీస్తు శుభ వార్తతో లోకమును దీవించుట మన భాగ్యము.

**మనము సత్యమును బోధిస్తాము** : సత్యము, మార్గము అను మాటలలో క్రైస్తవ్యమంతా సంగ్రహముగా ఇమిడి యున్నది. "మనము ప్రేమగలిగి సత్యమును చెప్పాలి" (ఎఫెసీ 4:15). సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:32; 1పేతురు 1:22).

**మనము వాక్యమును ప్రకటింతుము:** వాక్యమును ప్రకటించుము అని పౌలు ఆజ్ఞాపించాడు. దైవోక్తులను బోధించునట్లు బోధించాలి అని పేతురు చెప్పాడు (2 తిమోతి 4:2; 2:2; 1పేతురు 4:11). ఆజ్ఞాపింపబడుట యనగా విజ్ఞాపన కాదు. మన స్వాభిప్రాయములను బోధించరాదు.

**మనము దేవుని బోధను బోధిస్తాము** : నీనెవెకు వ్యతిరేకముగా బోధించమని యెహోవా యోనాకు చెప్పినప్పుడు, "నీవు లేచి నీనెవ మహా పురమునకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటింపుము" అని చెప్పారు (యోనా 3:2). దేవుని నుండి కలిగిన దానికి మనం కలుపకుండా తీసివేయకుండా, నిష్పక్షపాతముగా బోధించాలి (అపో.కా. 20:26,27; గలతీ 1:8,9; 2యోహాను : 9).

**ఈ మార్గమునంగీకరించు వారిని హెచ్చరించాలి** : మనము జ్ఞానులవలె నడుచుకోవాలి (ఎఫెసీ 5:15). జీవమునకు పోవుమార్గములో ప్రవేశించి ఒకడు దానిలో కొనసాగాలి (మత్తయి 7:14). క్రైస్తవునిగా యుండుట అనగా పరిశుద్ధ మార్గములో నడుచుకొనుడి యని మనమెరగాలి (యెషయా 35:8). మనము నిత్యము పురాతన మార్గములలో నడుచుకోవాలి (యిర్మీయా 6:16).

మనము ప్రభువు మార్గములో నడుచునప్పుడు అది నీతిమార్గమై యుండును (కీర్తన 23:3). అది ప్రేమమార్గమై యుండును (1 యోహాను 4:19). విశ్వాసమార్గమై యుండును (హెబ్రీ 11:6). పరిచర్యచేయు మార్గమై యుండును (మత్తయి 23:11,12).

**యి. క్లాడ్ గార్డ్‌నర్**



# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ
ఆంధ్రప్రదేశ్ - 533 001.
ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547
ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 43 మే - 2022 సంచిక -10

## రక్షించుటకు సువార్త దేవుని శక్తి యెట్లై యున్నది?

ఈ రోజుల్లో మనము వినేది ఏదీ మంచివార్తకాదని మనం అనుకొను చున్నాము. అయితే ఈ నేటి ప్రజలకు దేవుడొక మంచి వర్తమానమును కలిగియున్నారు. రోమీయులకు వ్రాసిన పత్రిక మొదటి అధ్యాయములో నేను సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నానని పౌలు ప్రకటించెను (రోమా 1:15). సువార్తను ప్రకటించు టకు ఎవడైనను పౌలువలె సిద్ధముగా యున్న యెడల అతనికి కొన్ని సంగతులు అవసరము. ఒకడు సువార్తను ప్రకటించుటకు ఇష్టపడని యెడల అతడు దానిని ప్రకటించలేదు. ఈ రోజుల్లో సువార్తయని ప్రకటింప బడేది అంతయూ నిజానికి దేవుని కలిగినట్టియు క్రీస్తునే ఆధారముగా చేసికొన్నట్టియు పాపములనుండి మానవులను రక్షించునట్టియు సువార్తకాదు. నేను సువార్త ప్రకటించుటకు సిద్ధముగా యున్నానని యెవడైన చెప్పగలిగిన యెడల అతడు ఆ సువర్త మానము నెరుగవలెను; అది మనుష్యులను పాపమునుండి రక్షించు దేవుని శక్తియని అతడు గ్రహించవలెను. సువార్తను ప్రకటించుటకు

సిద్ధముగా యున్నవాడు సువార్తను గూర్చి సిగ్గుపడువాడు కాదు. కొంతమంది బోధకులు క్రీస్తు సువార్తను గూర్చి సిగ్గుపడు వారిగ కనబడుదురు. క్రీస్తు సువార్తను మాని భవిష్యత్తులో జరుగబోవు సంగతులను గూర్చి, రాజకీయ పరిణామములను గూర్చి, పరిశుద్ధాత్ముడు వారి ద్వారా అద్భుతముగా పనిచేయుచున్న రీతిని గూర్చి వారు చాల గొప్పగా చెప్పుకొను చుందురు. క్రీస్తు సువార్తను ప్రకటించ లేనివాడు దానివిషయమై సిగ్గుపడు వాడు. సువార్తను గూర్చి సిగ్గుపడు వాడు నిజానికి క్రీస్తును గూర్చి సిగ్గు పడువాడు. సువార్తను గూర్చి సిగ్గుపడని వాడు సువార్తలోని గంభీరశక్తిని అనగా పాపులను రక్షించుశక్తిని తప్పక ప్రకటిం చగలడు.

రక్షించుటకు సువార్త దేవుని శక్తి ఎట్లయ్యన్నదో తెలిసికొనుట మంచిది. నమ్ము ప్రతివానిని రక్షించుటకు అది దేవునిశక్తి అయ్యున్నదని రోమా 1:16 లో పౌలు ప్రకటించిన తరువాత వచనములో పౌలు ఇట్లు వ్రాసెను: "ఎందుకనిన – నీతిమంతుడు విశ్వాస మూలముగ జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసమును కలుగు నట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడు చున్నది." సువార్త రక్షించుటకు దేవుని శక్తియై యున్నది. ఎందుకనగా అది మానవునికి మూడు అతి ప్రాముఖ్య సంగతులను బయలు పరచుచున్నది.

**మొదటిగా, సువార్త దేవుని నీతిని బయలు పరచుచున్నది.** సువార్త ఎందువలన రక్షించు శక్తియై యున్నది? ఎందుకనగా నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునట్లు విశ్వాస మూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవునినీతి దానియందు బయలుపరచబడి యున్నది. అయితే సువార్త బయలుపర్చే దేవుని నీతి యేమిటి? సువార్తకు ముందే దేవుడు నీతిమంతుడని బయలుపరచబడెను. యెహోవా తన మార్గములన్నిటిలో



నీతిగలవాడని కీర్తన 145:17లో వ్రాయబడియున్నది. అయితే దేవుని నీతి యేమిటి? "నేను దేవుని కృపను నిరర్థకముచేయును; నీతిధర్మశాస్త్రము వలననైతే అపక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే"యని గలతీ 2:21లో పౌలు వ్రాసెను.

ఇశ్రాయేలీయులు దేవుని నీతి నెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడలేదు. విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మ శాస్త్రమునకు సమాప్తియై యున్నాడని రోమా 10వ అధ్యాయములో అతడు తెలియజేసెను. మనుష్యుల పాపము లను క్షమించుట ద్వారా, వారిని రక్షించుట ద్వారా, దేవుడు మానవులను నీతిమంతులుగా చేయును. అయితే దేవుని నీతి అనగా ఆయన మానవులను నీతిమంతులుగా జేసే విధానము ధర్మశాస్త్రములో కాదు గాని సువార్తలో బయలు పరచబడెను. దేవుని కుమారుడైన క్రీస్తు సిలువపై మన పాపమునిమిత్తము మృతి బొందుట ద్వారా ఇది సాధ్యపడెను. "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింప బడుదుము'' (రోమా 5:8,9). రక్షించుటకు సువార్త దేవునిశక్తి ఎట్లాయెను? ఎట్లనగా ఆ వర్తమానము మానవులు నీతిమంతులగుట యెట్లో తెలియజేయుచున్నందువలన.

**సువార్తలో బయల్పరచబడిన రెండవ సంగతి, మనుష్యుని అవినీతి లేక దుర్నీతి.** రోమా 1:18లో, "దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడు చున్నది'' యని పౌలు వ్రాసెను.

మానవులు పాపులు అనే ఘోర సత్యమును మానవు లంగీకరించుట దుర్లభముగా కనబడుచున్నది. అయితే ఏ భేదమును లేదు; అందరు పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారని దేవుని వాక్యము విశద పరచుచున్నది (రోమా 3:23).

మానవుని దుర్నీతిని క్రీస్తు సువార్త అతనికి ఖచ్చితముగా ఎత్తి చూపించుచున్నది. ఉదాహరణకు క్రీస్తు యొక్క మరణము ద్వారా దేవుడు మన యెడల తన ప్రేమ వెల్లడి పరచెను; అయితే క్రీస్తుయొక్క సిలువ మానవుని పాపమును ప్రకటించుచున్నది. క్రీస్తు ఎవరికొరకు చనిపోయెను? “ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమును భక్తిహీనులకొరకు చనిపోయెను” (రోమా 5:6). అంతేకాదు, మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెనని 8వ వచనములో అతడు పలికెను.

పాపమంటూ లేదని చెప్పుకొని నంతమాత్రమున పాపము పరిష్కరింపబడదు. పాపము సువార్తికులు కనిపెట్టిన సంగతికాదు. జీవితములో సరియైన నిశ్చయతలను చేసికొనలేకపోవుట వలన సంభవించునది పాపము. రోమా మొదటి అధ్యాయములో ఆనాడు ప్రబలియున్న పాపములను కొన్నిటిని పౌలు వ్రాసెను. మొదటి శతాబ్దములో యున్న పాపములే ఈ 20వ శతాబ్దములో కూడ యున్నవి. దురాశ, నరహత్య, వ్యభిచారము, జారత్వము, తలిదండ్రుల కవిధేయత మొదలగునని ఆనాడున్నవి.

పౌలు యొక్క కాలములో పాపము వాస్తవము. నేటి మన జీవితములలో పాపము విచారకరమైన ఒక వాస్తవము. పాపము కొరకు క్రీస్తు పొందిన మరణమును తెలియజేయుట ద్వారా సువార్తపాపపు అధోగతిని బయలు పరచుచున్నది. దేవుని గొర్రెపిల్ల యగు క్రీస్తు ఈలోక



పాపముల కొరకు బలి ఇయ్యబడెను. అందుకే క్రీస్తు సువార్త పాపియైన మానవునికి తన పాపముల నెత్తి చూపించుచున్నది. సరిగదా దానికి విరుగుడును కూడ అతనికి బయల్పరచుచున్నది.

**మూడవదిగా, రక్షించుటకు సువార్త దేవుని శక్తియెందువల్ల నాయెనంటే, దానిలో దేవుని కోపము బయలుపరచబడుచున్నది.** సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలు పరచబడుచున్నదని రోమా 1:18లో పౌలు వ్రాసెను. మానవుడు చేయు పాపమునకు శిక్షలేకుండ పోలేదు. క్రైస్తవ యుగారంభమునకు ముందు జరిగిన ప్రతి అతిక్రమమును, అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొంది యుండెనని లేఖనములు విపులీకరించుచున్నవి (హెబ్రీ 2:2). మరల పాతనిబంధన కాలములో ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును నిరాకరించిన యెడల ఇద్దరు ముగ్గురు సాక్షులమాటమీద కనికరింపబడకుండ వాడు చంపబడే వాడని హెబ్రీ 10:28లో వ్రాయబడి యున్నది.

దేవుని యొక్క ప్రేమను, కృపను, కరుణను, దీర్ఘశాంతమును ఏబైబిలు అయితే మనకు తెలియజేయు చున్నదో, అదే బైబిలు దేవుని యొక్క ఉగ్రతను కూడ తెలియజేయు చున్నది. దేవుని యొక్క కోపము ఉద్రేకపూరితమైనది కాదు గాని అది న్యాయమైనది. పాపమువలన వచ్చు జీతము మరణమని ఆయన శాసించెను (రోమా 6:23). అంతేకాదు, దేవుడు పక్షపాతి కాడు. ధనవంతులకు, ధనహీనులకు మధ్య లేక విద్యావంతులకు విద్యలేని వానికి మధ్య ఆయన పక్షపాతము చూపడు; సరిగదా ఆయన ప్రతివానికి వానిని వాని క్రియలచొప్పున ప్రతిఫలమిచ్చును (రోమా 2:6). ఒక ఉగ్రత దినము రాబోవుచున్నది (రోమా 2:5). దేవుని యొక్క న్యాయతీర్పు బయల్పరచబడబోవుచున్నది. దేవుని యెడల

అవిశ్వాసులైవారు, ఆయన కవిధేయు లైన వారు తమకుతామే ఉగ్రతను సమకూర్చు కొనుచున్నారు. భక్తిహీనత మీదను, దుర్నీతిమీదను కలుగు దేవుని ఉగ్రతను సువార్త బయలు పరచుచున్నది గనుక, పాపము యొక్క తీవ్రతను అది అతి ప్రాముఖ్యముగా బయలుపరచు చున్నది. పాపమువలన కలుగు అంతిమ ఫలితము నిత్యనరకమని బైబిలు బోధించు చున్నది. నిత్య నరకమనగా నిత్యము శిక్షననుభవించే స్థలమని, అంతులేని యాతన ప్రదేశమని దైవగ్రంథము బోధించు చున్నది. పాపము చాల ఘోరమైనది. అది యిచ్చు జీతము బహుదు:ఖకర మైన మరణము. అది మానవుని అంతరాత్మను, మనశ్శాంతిని, పర లోకపు నిరీక్షణను నాశనము చేయును.

**క్రీస్తుసువార్త పాపమును పాపముగా బయలుపరచుచున్నది;** పాపము యెడల దేవుని ఉగ్రతను బయలుపరచుచున్నది. దేవుని ఉగ్రతను బయలుపరచుట ద్వారా క్రీస్తు సువార్త మనలను దేవుని యందును, క్రీస్తునందును విశ్వాసు లుగా చేయు టకు ప్రోత్సహించు చున్నది. అంతేకాదు సువార్త ఆజ్ఞలకు మనము లోబడునట్లు అది ప్రేరేపించు చున్నది. మొదటి శతాబ్ధములో దేవుడు మానవులను సువార్తద్వారా ఎట్లు రక్షించుచుండెనో ఇప్పుడును అదే సువార్తద్వారా మానవులను రక్షించు చున్నాడు. నీవు నీ గతపాపముల నుండి రక్షింపబడ వలెనంటే యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుము, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము. పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తునామ మున నీటిలో ముంచడము బొందుము. క్రీస్తు సువార్త ద్వారా రక్షింపబడిన నీవు ఇతరులను రక్షించుటకు రక్షింపబడితివని గ్రహించి రక్షించుటకు దేవుని శక్తియైన క్రీస్తు సువార్తను చాటుము!!



## సంగ్రహముగా బైబిలు చరిత్ర

బైబిలు సందేశం అంతా ఒక్క మాటలో, “యేసుక్రీస్తు ద్వారా దేవుని మహిమార్థమై మానవుని రక్షణ” యని చెప్పుకొనవచ్చును. బైబిలు సందేశం అంతా అదే. బైబిలు చరిత్రను మనం 15 కాలములుగా విభజింపవచ్చును. ఈ చరిత్రను మనం గ్రహించునప్పుడు బైబిలులో ప్రతి పుస్తకము యొక్క స్థానమును మనము గ్రహించుకొన వచ్చును.

**జలప్రళయముకు ముందు కాలము:** బైబిలు చరిత్రలోని మొదటి కాలము ఆదికాండము మొదటి అధ్యాయములో మనకు కనబడును. సమస్తము ఎట్లుఆరంభమాయెనో తెలియజేయు సమాచారము అందులో యున్నది. ఈ విశ్వము, భూమి, మానవుడు, కుటుంబము, పాపము, ఆరాధన మొ॥నవి ఎట్లు ఆరంభమా యెనో తెలియజేయుకాలమది. అది జలప్రళయమునకు ముందున్న కాలము.

**జలప్రళయము తర్వాత కాలము :** యిది నోవహుకాలములో సంభవించిన జలప్రళయము తరువాత కాలము. ఆదికాండము 9 నుండి 11 వరకు యున్న అధ్యాయములు దీనిని గూర్చి తెలియజేయును.

**పితరుల కాలము :** యిది కుటుంబ యజమానియగు తండ్రులకు దేవుడు తన చిత్తమును తెలియజేసిన కాలము. దేవుడు నేరుగా కుటుంబ యజమానితో సంభాషించిన కాలము అది. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మొదలగు వారితో దేవుడు సంభాషించిన కాలము అది. ఈ పితరుల కాలము ఆదికాండము 11 నుండి 45 వ అధ్యాయము వరకు యుండును. యోబు గ్రంథము కూడ దీనిలో చేర్చ వచ్చును.

**ఐగుప్తీయుల కాలము :** తరువాత కాలము యాకోబు ఐగుప్తునకు వెళ్లుటతో ఆరంభమగును. అక్కడ ఐగుప్తీయులు, హెబ్రీయులను ఘోరముగా హింసించిరి. బానిసలుగా

తీర్చిరి. వారు ఐగుప్తుబానిసత్వములో 400 సంవత్సరములుండిరి. తదుపరి దేవుడు మోషేద్వారా ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించుట జరిగెను. ఈ కాలము ఆదికాండము 46వ అధ్యాయము నుండి నిర్గమకాండము 14 అధ్యాయము వరకు యున్నది. ఈ కాలములోనే హెబ్రీయులు ఇశ్రాయేలీయులనబడిరి. ఇశ్రాయేలు అనుపేరు యాకోబు ఒక దూతతో పోరాడి గెలిచిన తరువాత ఆదికాండము 32లో ఇయ్యబడెను.

సీనాయి కొండవద్ద దేవుడు వారిని ఒక జనాంగముగా చేసి వారికి మోషేధర్మశాస్త్రమునను గ్రహించెను. వారు అన్యజనువలె అనేకదేవుండ్లను గాక ఒకే ఒక్క నిజదేవుడైన యెహోవాను వెంబడించుటకు అదివారికీయబడెను. యేసుక్రీస్తు ఈలోకములో ఉద్భవించుటకు దేవుడు ఒక జనాంగమును, వారికొక ధర్మశాస్త్రమును యిచ్చి కాపాడెను.

**అరణ్యయాత్ర కాలము :** ఇశ్రాయేలీయులు నలుబది సంవత్సరముల మట్టుకు చేసిన అరణ్యప్రయాణ కాలము అయిద కాలమగును. దానిని ప్రత్యేకముగా సంఖ్యాకాండము 13-14 అధ్యాయములలో కనుగొనగలము. మోషే కానానుదేశములోనికి వేగులవారిని పంపించాడు. ఆ దేశమును వేగుచూచుటకు వారు వెళ్లారు. పంపబడిన 12 మందిలోను పదిమంది ఆదేశమును స్వాధీనపరచుకొనలేమని, అక్కడివారు ఉన్నత దేహులని రిపోర్టుయిచ్చారు. అందువలన వారు నలుబది సంవత్సరములు అరణ్యయాత్రచేయవలసి వచ్చినది. ఆ వేగుల వారు కానానులో నలుబది దినములుండిరి గనుక దేవుడు వారిని నలుబది సంవత్సరములు అరణ్యయాత్ర చేయించారు. ఆ అరణ్యయాత్ర కాలమును నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండములు కనుగొనవచ్చును.

**విజయముల కాలము :** దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానమును నెరవేర్చుటకు గాను, దేవుడు కానానును



జయించి స్వాధీనము చేసికొనుటకు యెహోషువాను నడిపించారు. ఈ కాలమును గూర్చి యెహోషువ గ్రంధము మనకు తెలియజేయును.

**న్యాయాధిపతుల కాలము :** ఇశ్రాయేలీయులు ఆదేశమును స్వాధీనపరచుకొనుచున్నప్పుడు అక్కడయున్న అవిశ్వాస అన్యజనాంగములను వెళ్లగొట్టలేదు. వారిని వెళ్లగొట్టవలెనని దేవుడాజ్ఞాపించినను వారట్లు చేయలేదు. గనుక ఈ అవిశ్వాస జనాంగములు ఇశ్రాయేలీయులకు ఆత్మీయ సమస్యలను కలుగజేసిరి.

దేవుడు వారిని ఏలుటకు న్యాయాధిపతులను ఏర్పరచెను. నేడు మన మెరిగినట్లు వారు చట్టప్రకారము సలహానిచ్చువారు కాదు. వారు యుద్ధ నాయకులు, కొందరు ఆత్మీయ నాయకులు, న్యాయాధిపతులు మంచిగనే ఆరంభించిరి. యెహూ గిద్యోను, దెబొరా, యెఫ్తా మొదలగువారు న్యాయాధిపతులు. అయితే యెఫ్తాతో ఆరంభించి న్యాయధిపతులు స్వార్ధపరులవుటకు మొదలిడిరి. సంసోను కూడ అట్టివాడే. తద్వార అంతరంగిక యుద్ధములు, ఇశ్రాయేలీయుల కుటుంబములలో అంతరంగిక కలహములు మొదలిడెను. సమూయేలు న్యాయాధిపతులలో ఆఖరివాడు. అతడు వారి మొదటి రాజును కూడ ప్రతిష్ఠించెను.

**ఐక్యరాజ్యము :** రాజైన సౌలు మంచిగనే ప్రారంభించెను గాని చెడుగా అంతమాయెను. తదుపరి దావీదు రాజుగా అభిషేకించబడెను. అతడు కొన్ని పాపకృత్యములు జరిగించినను, మంచి రాజయెను. అతని కుమారుడైన సొలొమోను సమైక్యముగా యున్న ఇశ్రాయేలు దేశమును పాలించిన ఆఖరిరాజు. రాజైన దావీదు, సొలొమోనులు క్రీ॥ పూర్వము 1000 సం॥ల కాలములో పాలించిరి.

**విభాగింపబడిన రాజ్యము :** సొలొమోను కొనసాగించిన కొన్ని నిర్మాణముల కొరకు గాను ప్రజలపై పన్నుభారమును పెంచెను. సొలొమోను చనిపోయిన తరువాత

అతని కుమారుడగు రెహబాము ఆ పన్నులను మరింత ఎక్కువ చేసెను. దీనివలన రాజ్యములో చీలికలేర్పడెను. ఉత్తర మున నున్న పదిగోత్రముల వారు విడిపోయి ఇశ్రాయేలుదేశమైరి.

రెండుగోత్రములు యూదా, బెన్యామీను వారుదక్షిణమున యుండి యూదాదేశముగా ఏర్పడిరి. యెరూష లేము వారి ముఖ్య పట్టణమై యుండెను. విగ్రహారాధన వలన ఉత్తర దేశమును ఏ ఒక్క రాజుకూడ మంచివాడని పరిగణింపబడలేదు. వారు అష్షూరు రాజు వలన ఓడింపబడి క్రీ॥పూ॥ 722లో బానిసలు గా కొనిపోబడిరి. ఇశ్రాయేలు దేశము లోనికి ఇశ్రాయేలీయులు కాని వారిని అష్షూరీయులు తీసికొనివచ్చి ప్రతిష్ఠిం చిరి. వారు ఇశ్రాయేలీయులతో వివాహమాడగా వారి సంతతి సమరయులని పిలువబడిరి.

ఈ చరిత్ర 1 రాజులు, 2 రాజుల గ్రంథములలో లిఖింపబడి యున్నది. ఆ కాలములో యెషయా, హోషేయ, యోవేలు, ఆమోసు, యోనా, మీకా అనువారు ప్రవక్తలై ప్రవచించిరి.

**యూదా కాలము :** ఉత్తర దేశములో యున్న గోత్రముల వారు బందీలుగా కొనిపోబడిన తరువాత, దక్షిణ దేశములోయున్న గోత్రముల వారు 136 సంవత్సరముల మట్టుకు నమ్మకముగా యుండిరి. తదుపరి వారు కూడ బబులోను దేశములోనికి పరదేశులుగా కొనిపోబడిరి. యిది క్రీ॥పూ॥ 586లో సంభవించెను. దీనిని గూర్చి మనము 2 రాజుల గ్రంధములోను, 2 దినవృత్తాంతముల గ్రంధములోను చదువగలము. ఆ కాలమందు యిర్మీయా (విలాపవాక్య ములు), ఓబద్యా, నహూము, హబక్కూకు, జెఫన్యా అను ప్రవక్తలు ప్రవచించిరి.

**బందీలుగాయున్న కాలము :** యూదులు బబులోను బానిసత్వము లో 70 సంవత్సరములు బందీలుగా యుందురని ప్రవక్తయైన యిర్మీయా ప్రవచించెను. గనుక ఇశ్రాయేలీ యులు బబులోనులో బందీలుగా



యున్నది తదుపరి కాలమైయున్నది. యిర్మీయా, దానియేలు, యెహెజ్కేలు ఆ కాలమందు ప్రవక్తలైయుండిరి.

**పునరుద్ధరణ కాలము :** తగిన సమయమందు యూదులను బందీలు గా విడిపింతునని దేవుడు వాగ్దానము చేసారు. ఆ కాలమును పునరుద్ధరణ కాలమని మనం చెప్పుకోవచ్చును. అది క్రీ॥పూ॥ 520–516 కాలములో ఎజ్రా నెహెమ్యాల నాయకత్వములో సంభవించెను. ఎస్తేరు కూడ అదే కాలమునకు చెందినట్టిదే. హగ్గయి, జెకర్యా, మలాకీ అనువారు ఆ కాలము నాటి ప్రవక్తలు. ఎస్తేరు యొక్క కధనము పర్షియాదేశములో జరిగెను. బబులోను రాజును, అతని రాజ్యమును పర్షియా స్వాధీనము చేసికొనెను. కోరెషు అను రాజు ఇశ్రాయేలీయులు తమ స్వదేశమునకు తిరిగి పోవచ్చునని సెలవిచ్చెను.

**నిబంధనలమధ్య కాలము :** పాత క్రొత్త నిబంధనల మధ్య నాలుగు వందల సంవత్సరముల కాలముండెను. ఈ కాలమందు పర్షియాదేశము మాసిదోను ఫిలిప్పు అను వానికిని, అతని కుమారుడగు అలెగ్జాండరు చక్రవర్తి వలన ఓడించబడెను. వారు గ్రీకు సామ్రాజ్యమును, గ్రీకు భాషను మధ్యదరాప్రాంతమంతయు వ్యాపింప జేసిరి. అయితే గ్రీకు సామ్రాజ్యమును, రోమా సామ్రాజ్యము కూలద్రోసెను. మనమెరిగినట్లు రోమా సామ్రాజ్యము బహు ప్రఖ్యాతిగాంచినదాయెను. రోమీయులు మంచి రహదారులను నిర్మించిరి. బహుగా విస్తరించిన వారి సామ్రాజ్యములో వారి చట్టమును అమలు పరచిరి. తద్వారా శాంతి నెలకొల్పబడెను. వారు బహుప్రాచుర్య ముగా తపాలపద్ధతిని ప్రవేశపెట్టిరి. తండ్రియైన దేవుడు తన కుమారుని ఈ లోకమునకు పంపించు వాతావరణ మును ఈ పద్ధతులన్నియు ఉపయోగ పడెను.

**యేసుక్రీస్తు జీవితకాలము :** పాత నిబంధనలోని వందలకొలది ప్రవచనముల నెరవేర్పుగా యేసుక్రీస్తు ఈ లోకమునకవతరించెను. పాపులను రక్షించుటకు ఆయన ఈ లోకమున

కరుదెంచెను. 33 1/2 సంవత్సరములు జీవించెను. ఆయన రాకడ కొరకు సమస్తమును సిద్ధము చేయబడెను. ఇశ్రాయేలీయులు స్థిరపడిరి, మోషే ధర్మశాస్త్రము వారికీయబడెను. వారు నివసించుటకు పాలస్తీనా దేశము ఈయబడెను. తండ్రియైన దేవుడు యేమి చెప్పారో దానిని చేయుటకు యేసు సంసిద్ధుడై వచ్చెను. సిలువపై ఆయన మరణించెను. పాపపరిహార్ధ బలిగా తన్ను తాను సమర్పించు కొనెను. సమాధి చేయబడెను. మృతులలో నుండి మూడవదినమున తిరిగిలేచెను. తదుపరి పరమున కారోహణ మాయెను.

**క్రీస్తు సంఘము / రాజ్యకాలము** : యేసు తన సంఘమును కట్టుదునని వాగ్దానము చేసెను. (మత్తయి 16:18). ఆయన రాజ్యమైన సంఘము పెంతెకొస్తునాడు యెరూషలేములో అపొస్తలులతోను, మూడువేల మంది తోను స్థాపించబడెను. అపొ.కా. 2వ అధ్యాయము ఈ సంగతి విశదపరచు చున్నది. క్రీస్తు సంఘము క్రీస్తు రాజ్య కాలము తరువాత వేరొక కాలము వుండదు. యిది యేసుక్రీస్తు రెండవ రాకడ వరకు యుండును.

బైబిలు చరిత్రను మనం ఈ విధముగా తెలిసికొనుట ప్రాముఖ్యము. దేవుడు పనిచేయు విధానమును తెలిసికొని ఆయన వర్తమానమునందు విశ్వాసము కలిగి ఆయన ప్రేమకు విశ్వాసముతో విధేయతచూపుట అవుసరం.

**- పాల్‌హాలెండ్**

## ఇంతకు ముందు గాని ఇప్పుడు గాని

అయ్యో మోషే! ఇబ్బందిలో పడ్డాడు! తనకు వల్లకాని పనిని చేయు మని దేవుడతని ఆజ్ఞాపించుచున్నారు! ఆయన మాట విన్న తరువాత, "మోషే ప్రభువా ఇంతకు మునుపైనను నీవు నీ దాసునితో మాటలాడినప్పటి నుండి యైనను నేను మాటనేర్పరి కాను, నేను నోటి మాంద్యము నాలుక మాంద్యము గల వాడనని యెహోవాతో చెప్పెను" (నిర్గమ 4:10). ఇంకొక మాటలో



ప్రభువా నేను కాదు, ఇంకొకరిని పంపుము అన్నట్లున్నది.

ఒక్క క్షణంలోనే దేవుడు మోషే యొక్క నోటి మాంద్యము నాలుక మాంద్యము తీసివేసి మోషే చెప్పిన సాకును కొట్టివేయగలరు. గాని ఆయన అట్లు చేయలేదు. అతని బలహీనతతోనే ఆయన మోషేను తిరిగి ఐగుప్తుకు పంపారు!

అపొ. పౌలు కూడ తన శరీరములో యున్న బలహీనత నెరిగి దానిని తొలగించుకుని ప్రభువును వేడుకొన్నాడు. యిది వింతగా కనబడునుగాని "నీ బలహీనతయందు నాశక్తి పరిపూర్ణ మగుచున్నది" యని ప్రభువతనికి చెప్పారు. ఆ మాటవిని అపొ.పౌలు కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచి యుండు నిమిత్తము విశేషముగా నా బలహీనతల యందే బహు సంతోష ముగా అతిశయపడుదును. నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీనతలలోను, నిందలలోను, ఇబ్బందులలోను, హింసలలోను, ఉపద్రవములలోను నేను సంతోషించు చున్నానని" అతడు చెప్పాడు (2 కొరింథీ 12:9,10). పౌలు తన శారీరక బలమును గూర్చి చెప్పిన యెడల అతని జీవితంలో దేవుని శక్తి కనబడకపోవును.

నేను కూడ బహుశా మోషేతో కొంత పాలిభాగస్థుడను. నిర్దిష్టమైన క్రైస్తవ బాధ్యత నాయెదుట ఉంచ బడియున్నది. దేవుడు నాకేదైనాపని అప్పగిస్తే దానిని నిర్వర్తించే సామర్థ్య మును ఆయన నాకనుగ్రహించును అని తలస్తాను. గాని అనుగ్రహింపరు. నేను ఇంకానేనే, ఆయన నన్ను వాడు కొనకముందు నా బలహీనతలను ఆయన నిర్మూలించనక్కరలేదు. నిజానికి దేవుని శక్తి నా బలహీనతల యందు బయలు పడుచున్నది!

మనం ఆత్మ విశ్వాసముతో సంపూర్తిగా నింపబడియుంటే మనలో దేవుని శక్తిలేనట్లే. "అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదైయుండునట్లు మంటి ఘటము లలో ఈ ఐశ్వర్యము మాకు కలదు" (2 కొరింథీ 4:7).

**–జాన్‌గిప్పన్**

# నీ నోటిని చేసిన వాడెవడు ?

మండుచున్న పొద యొద్ద మోషేతో దేవుడు “నీ నోటిని చేసిన వాడెవడు?”యని ప్రశ్నించారు (నిర్గమ 4:11). ఫరో యెదుటికి వెళ్లి దేవుని దరపున, ప్రజల దరపున మాట్లాడు మని దేవుడు మోషేకు ఆజ్ఞాపించారు (నిర్గమ 3:10,11; 13–18). తానాపని చేయలేనని మోషే సాకులు చెప్ప సాగాడు (4:10). తదుపరి వచనాలను చదివితే మానవునికి నోరిచ్చిన వాడు దేవుడే గనుక, మోషే తన నోటిద్వారా యేమిచేయగలడో దేవునికి ఎరుకే. తదుపరి బైబిలు చరిత్రనుబట్టి మోషే గొప్ప నాయకుడయ్యాడు. దేవుని ప్రజలతోను, ఫరోతోను అతడు తరుచు మాట్లాడాడు. ఆయన సృజించిన నోటిని గూర్చి కొన్ని ఆత్మీయ సూత్ర ములను ఇప్పుడు పరిశీలించుదము.

**దేవుని కొరకు ఉపయోగపడే శక్తి**

మానవుని అతని నోటిని అనేక గొప్ప సంగతులను సాధించునట్లు దేవుడు సృజించారు. దేవుడు మన నుండి కోరేది అదియే. మన నోటిని మంచి కొరకు దిగువరీతులుగా విని యోగించగలము :

సువార్తను బోధించడానికి, ఉపదేశించడానికి (2 తిమోతి 2:2)

ప్రేమ గలిగి సత్యమును చెప్పుటకు (ఎఫెసీ 4:15).

సహజముగా అబద్ధమును గాక సత్యమును చెప్పుటకు (ఎఫెసీ 4:25).

మనలో యున్న నిరీక్షణను గూర్చి అడుగువానికి సాత్వీకముతోను, ఓర్పు తోను జవాబిచ్చుటకు (1 పేతురు 3:15).

దీనివలె కొలస్స 4:6లో “ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్య వలెనో మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్లు ఎల్లప్పుడు రుచి గలదిగాను, కృపా సహితము గాను ఉండనియ్యుడి” యని చెప్ప బడినది.

అక్రమముగా నడుచుకొను వానికి బుద్ధి చెప్పవచ్చును, ధైర్యము చెడినవారికి ధైర్యము చెప్పవచ్చును. బలహీనులకు ఊతమియ్యవచ్చును (1 థెస్స 5:14). మరల 2 తిమోతి 4:2లో చెప్పబడినట్లు ఖండించుటకు, గద్దించుటకు, బుద్ధిచెప్పుటకు మన నోటిని వినియోగించగలము (2 తిమో



4:2). మన నోటిని మంచి పనులకు ఉపయోగించుకొన్ని సందర్భములు యివి.

**మన నోటిని దుష్ప్రయోజనము చేసి కొనవచ్చును**

తాను అనకూడని మాటల నాడుటవలన మానవుడు తరుచు దేవుని నిరుత్సాహపర్చాడు. కొందరు తమ నోటిని వినియోగించే విధానము చూస్తే దేవుడు కాదుగాని సాతానుడే వారి నోటిని చేసినట్లు గుర్తించగలము! యేసుప్రభువు ఇట్లు చెప్పారు : “సర్ప సంతానమా మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచిమాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా. సజ్జనుడు తన మంచి ధననిధిలో నుండి సద్విషయములను తెచ్చును; దుర్జనుడు తన చెడ్డధన నిధిలో నుండి దుర్విషయ ములను తెచ్చును. నేను మీతో చెప్పున దేమనగా, మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతిమాటను గూర్చియు విమర్శదినమున లెక్క చెప్పవలసి యుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు” (మత్తయి 12:34–36).

**ఈ ప్రాముఖ్య బోధ నుండి దిగువ సంగతులు గమనించుము :**

మనమెవరి సంతానమో మన సంభాషణ బయలుపరచును, దేవుని సంతానమా? లేక సాతాను సంతా నమా? (సర్పసంతానమా?) సర్ప ములు విషపూరితములు, క్రూరమైన జంతువులు మరియు మరణకరమై నవి. కొందరు తమ తండ్రియైన సాతాను సంతానము (యోహాను 8:44). గనుక చెడ్డమాటలు పలుకు ప్రతివాడును అట్లేయుండును. యాకోబు 3:8 చూడుము.

మన సంభాషణ మంచి హృదయము నుండి గాని చెడ్డ హృదయము నుండి గాని వచ్చుచున్నాడో లేదో తెలియ జేయును. గనుక మనుష్యుడు మంచివాడో చెడ్డవాడో తన నోటి సంభాషణ గుర్తుచేయును.

మనుష్యుడు తన సంభాషణను గూర్చి ఒకానొక దినముందు లెక్క

చెప్పవలసి యుండును. పనికిమాలిన ప్రతిమాట, ప్రతి నిష్టూరము, ప్రతి దుర్భాష, ప్రతి అశ్లీల హాస్యపదము, ప్రతి అబద్ధము, ప్రతి విమర్శ తీర్పు దినమందు మరల వినిపించబడును. లెక్క చెప్పవలసి యుండును. ఆ రోజు ప్రతివాడు తన్ను గూర్చి లెక్క చెప్పు కొనవలసియుండును.

మనము పలుకు మాటలు మనలను రక్షించగలవు లేదా శిక్షించ గలవు. యేసుప్రభువు యొక్క నామమును ఒప్పుకొనుట ద్వారా మన మాటలు మనలను రక్షించగలవు. లేదా మనము పలుకు వ్యర్థమైన మాటలు మనలను శిక్షించగలవు.

**అబద్ధము లాడుట వలన మనము నశించగలము (ప్రక 21:8).**

కలహాపు మాటలు శిక్షిస్తాయి: "నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహా సభకు లోనగును, ద్రోహి అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" (మత్తయి 5:22).

**అబద్ధ సిద్ధాంతములను బోధించుట ద్వారా (మత్తయి 15:13; 1 తిమోతి 1:10).**

రోమా 16:17-18 ఇట్లుచెప్పు చున్నది "సహోదరులారా మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను, ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండు డని మిమ్మును బతిమాలు కొను చున్నాను. వారిలో నుండి తొలగి పోవుడి. "అట్టి వారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు; వారు ఇంపైన మాటల వలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు".

కొండెగాండ్రు, హింసకులు, అపవాదకులు, బింకములాడు వారు, చెడ్డవాటిని కల్పించువారు మొదలగు వారందరినీ బైబిలు ఖండించుచున్నది. (రోమా 1:29-32; గలతీ 5:15).

దుర్భాషలు, సిగ్గుమాలిన సంభాషణలు మొదలగునవి ఖండింప బడినది (ఎఫెసీ 4:29, 31; 5:3,4; కొలస్స 3:8).

**భాషను గూర్చి దేవునినే నేర్పించనీయుము**



దేవుడు మోషేతో ఇట్లన్నారు : "కాబట్టి వెళ్లుము, నేను నీ నోటికి తోడై యుండి నీవు ఏమి పలుక వలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను" (నిర్గమ 4:12). దేవుడు వాక్పూర్వక ప్రేరణను గ్రహించెనని మనము ఒప్పు కొందుము. ఈ వచనము యొక్క కేంద్రము మోషే అయ్యున్నాడు (నిర్గమ 4:2-15). అయితే నేడు దేవుని యొద్ద నుండి నేరుగా ఎవనికీ ఎవ్విధమైన బయల్పాటులేదు. గాని మనం తెలిసి కొన వలసినదంతా ఆయన మనకు బోధించారు. మన సంభాషణ ఎట్లుండాలో ఆయన లిఖితపూర్వక గ్రంధము మనకు నేడు బోధించు చున్నది.

మనమేమి పలకాలో, యేమి పలుక కూడదో దేవుడే మనకు నేర్పించు నట్లు అంగీకరించాలి. ఇంత వరకు మనము చూచిన వచనములన్నీ మరల చదవాలి. మరికొన్ని దిగువ నీయబడినవి.

"నేను నిన్ను కీర్తించునప్పుడు నా పెదవులును, నీవు విమోచించిన నా ప్రాణమును నిన్ను గూర్చి ఉత్సాహ ధ్వని చేయును. నాకు కీడుచేయ జూచువారు సిగ్గుపడి యున్నారు. వారు అవమానము పొందియున్నారు. కాగా నా నాలుక దినమెల్ల నీ కీర్తిని వర్ణించును" (కీర్తన 71:23,24).

"యెహోవా చేసిన కార్యము లను, పూర్వము జరిగిన ఆశ్చర్య కార్యము లను నేను మనస్సునకు తెచ్చు కొందును. నీకార్యమంతయు నేను ధ్యానించు కొందును, నీ క్రియలను నేను ధ్యానించుకొందును" (కీర్తన 77:11,12).

"యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఆయన నామమును ప్రకటన చేయుడి. జనములలో ఆయన కార్యములు తెలియజేయుడి. ఆయనను గూర్చి పాడుడి. ఆయనను కీర్తించుడి. ఆయన ఆశ్చర్య కార్యములన్నిటిని గూర్చి సంభాషణ చేయుడి" (కీర్తన 105:1,2).

"యెహోవా నీ క్రియలన్నియు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నవి. నీ భక్తులు నిన్ను స్తుతిం చుదురు. ఆయన రాజ్యమహోన్నత ప్రభావమును, ఆయన బలమును నరులకు తెలియజేయుటకు నీ భక్తులు నీ రాజ్యప్రభావమును గూర్చి చెప్పు

కొందురు, నీ కార్యములను గూర్చి పలుకుదురు" (కీర్తన 145:11,12).

"సరిగ ప్రత్యుత్తరమిచ్చిన వానికి దాని వలన సంతోషము పుట్టును. సమ యోచితమైన మాట ఎంత మనోహరము!" (సామెతలు 15:23).

"విస్తారమైన మాటలలో దోష ముండక మానదు. తన పెదవులను మూసికొనిన వాడు బుద్ధిమంతుడు" (సామెతలు 10:19)

ఇంకా సామెతలు 15:28, 20:15; 21:23; 24:26; 25:1; 25:15; తీతు 2:7,8ని కూడా చదువుము.

**చివరి హెచ్చరిక**

కీర్తన 50:16-23 ఇట్లు చెప్పు చున్నది: "భక్తిహీనులతో దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నారు. నా కట్టడలు వివరించుటకు నీకేమి పని? నా నిబంధన నీ నోటనుంచెదవేమి? దిద్దుబాటు నీకు అసహ్యము గదా. నీవు నా మాటలను వెనకకు త్రోసివేసిదవు. నీవు దొంగను చూచినప్పుడు దానితో ఏకీభవించెదవు, వ్యభిచారులతో నీవు సాంగత్యము చేసిదవు. కీడు చేయవలెనని నీవు నీ నోరు తెరచు చున్నావు. నీ నాలుక కపటము కల్పించుచున్నది. నీవు కూర్చుండి నీ సహోదరుని మీద కొండెములు చెప్పుచున్నావు. నీ తల్లి కుమారుని మీద అపనింద మోపు చున్నావు. ఇట్టి పనులు నీవు చేసినను నేను మానినైయుంటిని. అందుకు నేను కేవలము నీవంటివాడనని నీవను కొంటివి. అయితే నీ కన్నుల యెదుట ఈ సంగతులను నేను వరుసగా ఉంచి నిన్ను గద్దించెదను. దేవుని మరచు వారలారా, దీని యోచించుడి, లేనియెడల నేను మిమ్మును చీల్చి వేయుదును. తప్పించు వాడెవడును లేకపోవును. స్తుతియాగము అర్పించు వాడు నన్ను మహిమ పరచు చున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కను పరచునట్లు వాడు మార్గము సిద్ధపరచు కొనెను".

అవినీతిపరుల నోట తన వాక్యముండవలెనని దేవుడుకోరలేదు. క్రైస్తవుడనని చెప్పుకొనుచు దేవుని వాక్యముకు విరుద్ధముగా ప్రవర్తింప కూడదు. నీ నోరుచేసినదెవరు? ఆయన చిత్తమును బట్టి పలుకు, ప్రవర్తించు!!

**–ఆర్.సి.లూపో**



# ఈ మార్గమును గూర్చి బోధించుట

అపొస్తలుల కార్యములలో క్రీస్తు సంఘాన్ని గూర్చి చెబుతు దానిని "ఈ మార్గము" అని లూకా కనీసం 6 సార్లు వివరించాడు. పౌలు తన మతమును గూర్చి చెబుతు, "వారు మత భేదమని పేరు పెట్టు ఈ మార్గము చొప్పున నా పితరుల దేవుని సేవించుచున్నానని" పలికాడు (అపొ.కా.24:15).

**ఈ మార్గమనగా యేమిటి?** ఈ మార్గము ఒక క్రైస్తవ విధానము. అది సత్యారాధన జరిగించు మార్గము. అది జీవన మార్గము. క్రైస్తవ్యము ఒక జీవన విధానము, రక్షణ మార్గము, సేవా మార్గము, నిరీక్షణ మార్గము. ఈ మార్గము ద్వారానే మనం జీవితాన్ని అనుభవిస్తాము. దీనిద్వారనే రాబోవు లోకంలో నిత్యము జీవిస్తాము (1 పేతురు 3:10-12; యోహాను10:10; లూకా 19:10; 1యోహాను 2:25).

**ఈ మార్గమును బోధించుట అనగానేమి?** ఒకడు ఈ మార్గమును గూర్చి బోధించునపుడతడు క్రీస్తును ఆయన సువార్తను బోధిస్తాడు. మనము ఈ మార్గమును గూర్చి బోధించు నప్పుడు దిగువ సంగతులను బోధిస్తాము:

**క్రీస్తును గూర్చి బోధిస్తాము :** ఫిలిప్పు సమరయులకు, నపుంసకునికి క్రీస్తునుగూర్చి బోధించాడు (అపొ.కా. 8:5,12,35). మన రక్షణయైన క్రీస్తు మన ముఖ్యధ్యేయము (అపొ.కా.2:22; యోహాను14:6). మనం మనలను గూర్చి గాని, మన అభిప్రాయములను గాని, సంశయములనుగాని, వ్యక్తిగత కోరికలను గూర్చిగాని బోధించరాదు (1కొరింధీ 2:2; 2కొరింధీ 4:5).

**మనము క్రీస్తుసంఘాన్ని గూర్చి బోధిస్తాము :** సమరయలో ఫిలిప్పుక్రీస్తు ను గూర్చియు, దేవుని రాజ్యమును గూర్చియు బోధించాడు (అపొ.కా.8:12). సంఘము యొక్క తత్వమును, విలువను బోధించకుండా ఈ మార్గమును గూర్చి బోధించలేము, క్రీస్తు నుండి ఆయన సంఘమును విడదీయలేము (అపొ.కా. 26:23, 31;ఎఫెసీ 5:32).

**మనము సువార్తను బోధిస్తాము :** సర్వలోకమునకు, సర్వసృష్టికి సువార్త బోధించాలని యేసు మనలనాజ్ఞాపిం చారు. (మార్కు 16:15, 1కొరింధీ